కథ

# గౌరవావమానం

దూపాటి సంపత్కుమారాచార్య

ఈ కథ పేరు చూసి మా ఆవిడ "అవ్వ్వ" అంది. ఆమె తెలుగు పండితురాలు

గౌరవమున్ను అవమానమున్ను అని ద్వంద్వ సమాసమా- గౌరవమైన అవమానము అనే "కర్మ" ధారయమా? గౌరవానికి అవమానం అనే షష్ఠీయా?

నాకు తెలిసినంతవరకూ హాస్యబ్రహ్మ భమిడిపాటి వారు ఓ కథ వ్రాశారు. దానిలో అల్లుడు అత్తగారికి ఉత్తరం రాస్తూ- అందులో బండి బోల్తాకొట్టి మురుగుకాలువలో పడింది. ఈ మధ్య మీ అమ్మాయికి జ్వరం వచ్చిపోయినది" అని రెండు వాక్యాల్లో "మురుగు" అంటే బంగారు మురుగనీ కాలువలో పడిందనీ- అమ్మాయి జ్వరం వచ్చి చనిపోయిందనీ ఏడ్చిందా తల్లి- అందులో ఒకరు అమ్మాయికి అని షష్ఠీ విభక్తి ఉందిగా బట్టి- అని పాండిత్యం ఒలకబోస్తుంటే హూ ఆస్క్‌డ్ యువర్ షష్ఠీ విభక్తి?- అన్నట్టు నా కథలో ఏ సమాసం ఉంటే ఏం? జరిగిన కథ అది.

ఆయింటి ముందుకు రాంగానే కామేశ్వరరావు తలెత్తి చూసేవాడు. అదే సమయంలో- ఆ యింట్లో [అద్దెకే] కాపురం ఉన్న కమల ఓసారి రోడ్డుమీద పోతున్న కామేశ్వరరావును చూసేది. ఇలా రెండ్రోజులు అయ్యాక సరిగా కామేశ్వరావు వచ్చేటైంకు కమల పని అంతా పూర్తి చేసుకొని బియ్యం ఏరటానికి వీధి తలుపు తీసుకొని గుమ్మంలో కూర్చునేది. పానుగంటి లక్ష్మీనరసింహారావుగారు ప్రేమాయణాలు ఎలా జరుగుతాయో రాశారు.

ముందు చూసీ చూడనట్టు చూడటాలు- తర్వాత ఒకరినొకరు ఎదురుగా వచ్చేప్పుడు- కొంచెం సిగ్గుతో వెనక్కి చూడటం. ఆ తర్వాత ఆకాస్త సిగ్గూ ఒదిలేయటం- తర్వాత డాష్ యిచ్చి నొచ్చుకోటం- సారీ అనటం తర్వాత్తర్వాత ఇవన్నీ మాయమైపోయి ఆ ప్రేమికుల జంట తుప్పువట్టిన పటకార ఓ పట్టాని ఊడిరానట్టు- అతుక్కోవటం!

అయితే కమల లక్షణంగా పెళ్లయిన యువతి. కామేశ్వరరావు నిక్షేపంగా ముగ్గురు పిల్లల తండ్రి- అయితే వాళ్లు ఒకళ్లనొక చూసుగోని ప్రేమించేందుకు కొత్తగా యౌవనంలోకి అడుగుపెట్టిన వాళ్లేంగారు.

మూర్తి కమల భర్త. ఓ రెండు రోజుల తర్వాత కామేశ్వరావుని కాఫీకి ఆహ్వానించాలని నిశ్చయించుకున్నాడు.

"వచ్చేస్తున్నారండీ ఆయన" అంది కమల. మూర్తి రోడ్డు మీదికి వచ్చేశాడు. కామేశ్వరావు తానేదో తప్పుచేస్తున్నాడుగాబట్టి అతను నడిబజార్లో నిలబెట్టి "ఫూల్" అంటూ ఇంగ్లీషులో- తెలుగులో- హిందీలోనూ తిట్టటమో- ఏదోటి చేస్తాడనుకున్నాడు. అందులోను కొట్టేసిన పర్సుతో సహా దొరికిన దొంగల్లా అయిపోయాడు కామేశం.

"హల్లో"

"హల్లోల్లో హల్లో ఎప్పుడూ- బలవంపట్టే భామ ఒడిలో" పాట విన్పడ్తోంది ఓ వంక.

ఈ గౌరవ సంబోధనకి ఏం చేయాలో తెలీలేదు- ఉక్కిరిబిక్కిరి అయ్యాడు కామేశం. మూర్తి కమల ఇంట్లో నుంచి వచ్చాడు గాబట్టి- ఏదో రిలేషను అవచ్చు. అతనితో ఆమె ప్రేమ సందేశం పంపటమో! లేక..

"నా మనసే నామాటే వినదంటూ" అంటూ మరో ప్రేమ రికార్డు విన్పించింది" హల్లో. మీరు.. ఏం చేస్తుంటారు. ఐయాం మూర్తి చీఫ్ ఎకౌంటెంటు. రండి. మా ఇంట్లోకి"

కామేశం ఉబ్బి తబ్బిబ్బయ్యాడు. అతనిలో కమల రూపం కలవరంపెట్టింది. ఎంత చక్కటి అవకాశం. పొద్దునే ఎవరి మొగం చూశాడో తాను! తన మనసులో ఇన్నాళ్ళు మసలిన ఆ యువతి ఇంట్లోకి తాను వెళ్తున్నాడు.

తలెత్తి చూశాడు. గుమ్మంలో ఉన్న కమల రండన్నట్లు ఓ చూపు విసిరింది. అతను మూర్తితో మాట్లాడుతూనే- వాళ్ళ గుమ్మంవైపు నడిచాడు.

"అతిప్రేమ పాపశంకి"

ఏమో లోపలికి తీసికెళ్ళి చావగొడితే- ప్రేమించటం కాకుండా తాడించటం అవుతుంది.



లోపలికి తీసుకెళ్లిన ఈ మూర్తి ఇప్పుడు సౌమ్యంగా కన్పించినా లోపలికి రాగానే రుద్రుడై తన లెంప మీద లాగి....

'ఛటో' మన్న చప్పుడు.. "అబ్బా" అన్న కామేశం- శబ్దం ఒక్కసారే విన్పించి గుమ్మంలో ఎక్కబోతున్న మూర్తి ఆశ్చర్యపడ్డాడు.

"ఏం ఏమైందీ".

"ఏమీ కాలేదు. రోడ్డు మీద ఎవరిదో సైకిలు బర్స్టయింది. అంతే" పక పక నవ్వింది కమల. క్రిందేమన్న రత్నాలు పడ్డాయేమోనని క్రిందికి చూశాడు కామేశం!.

"ఈమె నా భార్య మిసెస్ కమల. బి.ఏ. కమలా.. వీరు అదే కథలు గట్రా రాస్తుండే నీ ఫెవరేట్ రచయిత... ఆ పేరు.. పేరు..." బాగోదని కామేశ్వరరావు నోరు తెరిచాడు. అపోజిట్ సెక్సుతో మాట్లాడాలంటే చాలా ధైర్యం కావాలి.

"మేకేశ్వర్".అన్నాడు. కామేశ్వర అనబోయి.

ఆ 'మేక్-గారు' వీరే! వీరు వ్రాసిన కథలు అన్ని పత్రికల్లో వస్తాయి. ఆయన కథ చదివి నవ్వని వాడికి నాలుగు వేల పదహారు రూపాయలు బహుమతి అని ఓ పత్రిక ప్రకటించింది" అన్నాడు మూర్తి.

కామేశ్వరరావుకు మతిపోయింది తానే కథలు రాయలేదు. అసలు పరీక్ష పేపర్లు రాయటమే చేతగాక ఎస్.ఎస్.సి.లో ఒక్కో సబ్జక్టు చెసి రెండేసి సంవత్సరాలు రాసి "పక్షత్రం" మార్కులతో ఉండే వీరజవాన్ లాగా చివరికి ప్యాసయిన తనను. ఈ మూర్తి ఎందుకు పొగుడుతున్నట్లు? ఒక వేళ పొరబాటు పడ్డాడేమో! తాను ఆ మేకేశ్వరుణ్ణి కాదని చెబితే కమల వాళ్లింట్లోకి వెళ్ళి కాస్సేపు చూపుల అతిథ్యం పొందే అవకాశం జారిపోతుంది. ఏమైనా ఇలాంటి అవకాశం రాదు.

తనను ప్రేమించే భార్య- తానిష్టపడే ఉద్యోగం దొరకవంటారు మరి; కామేశం తల తిరిగిపోయింది.


క్రికెట్‌లో బ్యాటింగ్ చేసేవాడు వికెట్టు రక్షించుకొన్నట్లు నీవు రక్షించుకో అంది అంతరాత్మ.

లోపలికి అడుగుపెట్టడంతోటే. రెండు కుర్చీలు కన్పించాయి. మూర్తి కామేశానికి ఓ కుర్చీ చూపిస్తూ- రెండోదాన్లో తానే కూర్చుంటూ తలవంచుకొని మాట్లాడుతూనే ఉన్నాడు.

కామేశం- వీలున్నప్పుడల్లా కమల నోసారి చూసి కళ్లతోటే సంతోషిస్తున్నాడు.

"అన్నట్లు మా కమల మీ కథలంటే చెవి గోసుకుంటుంది కత్తిపీటతో- రోజూ చెవులు కుట్టించటం నా పని అయి కూర్చుంది.... అన్నట్లు మేకేశంగారూ నిలబడే ఉన్నారే రండి-"

మూర్తి ఆప్యాయంగా చేయి పట్టుకొన్నప్పుడు- కామేశం కళ్లు కమల మీదే ఉన్నాయి. కమల- ఆ చూపులు సహించని దానిలాగా- రెండో గదిలోకి పోబోతూ....' కూర్చోండి- కాఫీ తెస్తాను' అంటూ



"డాక్టరుగారూ! నాకు దగ్గరగా ఉన్న వస్తువులు కనిపించడంలేదు!" అని చెప్పాడు ఓ పేషెంట్ కంటి డాక్టరు దగ్గరకెళ్ళి.

"ఆ మాత్రానికే ఆందోళన ఎందుకు? ఆ వస్తువులనేదో దూరంగా పెట్టుకుని చూడండి!!" - తాపీగా చెప్పాడు డాక్టర్.

-ఋషిశ్రీ [కమ్మపాళెం]

లోనికి వెళుతూ విసిరిన చూపుబాణంతో కామేశానికి తెలుగు సినిమాల్లో ప్రేమ ఘట్టాలు జ్ఞాపకానికి వచ్చేశాయి.

బలవంతంగా భుజాలు అదిమిమూర్తి అతన్ని కుర్చిలో కూర్చోబెట్టాడు. ఆహా- ఏమి భార్యాభర్తలు! భార్యకిష్టుడైన తనని ఆహ్వానించి ఎంత గౌరవిస్తున్నాడు! మూర్తి ఎలాగైనా సంస్కారిలాగా ఉన్నాడు.

కామేశం మైండులో మరో- మైండు ప్రవేశించింది. కుర్చీలో కూలేసి లేవకుండా అదిమిపట్టి తెలుగు సినిమాల్లో విలను అనుచరులు కలిసి హీరోని బాదినట్లు బాది 'స్కౌండ్రల్- ఈ దఫా కమల వంక అలా తినేసినట్లు చూస్తే జాగ్రత్త! మర్డర్ చేస్తాం!" అంటే-



ధన్‌మన్న పెద్ద చప్పుడుతో క్రిందపడ్డాడు కామేశం. ఆ కుర్చీకి రెండు కాళ్లు ఎప్పుడో విరిగితే- తాత్కాలికంగా అతికించేశారు గాబోలు కుర్చీల్లోంచి వెనక్కిపడ్డాడు.

"అయ్యయ్యో! పడ్డారా" అంటూ... రెండో గదిలోంచి ఓ ఆకారం వచ్చింది. ఆ వచ్చినాయన మగాడిలా ఉన్నాడు. నడుముకు గట్టి దెబ్బ తగిలి- కామేశం కళ్లు బైర్లు క్రమ్మాయి. హఠాత్తుగా తాను క్రిందబడటం- మోచేతుల్లో ఆ కుర్చీ తాలూకు తుప్పు మేకులు యథాశక్తి గుచ్చుకోటం! దాన్లోంచి నెత్తురు రావడం ఓసారి జరిగిపోయినా కామేశం కళ్లలో తెలుగు కవిత్వం వచ్చింది. తనని లేవనెత్తటానికి వచ్చిన వ్యక్తి 'కమల' కాకూడదూ! అప్పుడు తాను బాలు గొంతుతో యుగళగీతం....

'ఏడుపేలనోయి! ఈ విరుగబడిన వేళ
నడుము విరిగిపోయిన వేళ
బాధ ఏలనోయి! క్రింద పడిన వేళ-
ఆమె చూపులు పైన బడిన వేళ!'

కాని వచ్చిన వ్యక్తి సినిమాల్లో విలన్‌లాగా ఉన్నాడు. చీటీ రవికలగుడ్డలాంటి లుంగీ - అతని నడుం చుట్టు తాను చేతులు వేస్తే - ఒకవైపు కన్నారావు. కోరమీసాలు -. అంకుశం రామిరెడ్డి సైపు బాల్డు హెడ్డు. క్రూరమైన చూపులు. అతను వస్తూనే కామేశాన్ని ఓ చేత్తో లాగి నిలబెట్టబోయాడు. కామేశం - అసలే బక్క మనిషి. దానికి తగ్గట్టు తెలుగు కవులు వర్ణించినట్లు అతనికి నడుం శూన్యం. ఒక్క ఎముక - తప్ప ఏమీ లేదు. అదీ యీ దెబ్బతో విరగడమో, ఫ్రాక్చర్ అవటమో అయి వదిలిన తోటకూరకాడలాగ వంగపోయిన అతన్ని ఆ విలను భుజాన్న ఆనించుకున్నాడు.

కమల మూర్తి లోపల మాట్లాడుకుంటున్న మాటలు లీలగా విన్పడ్డాయి. 'ఎలా అండీ.. ఆ కుర్చీ మంది కాదు. ఆ వచ్చినాయన మేకేశమో కామేశమో చచ్చేలావాయె. ఆ బరువుకు ఆ కుర్చీ రెండు కాళ్లు విరిగాయి. ప్రక్కింటి వాళ్లు బాగుచేసి యిమ్మంటారేమో.'

'నోర్మూసుకోవే. ఆ కామేశంగారు ఎంత మంచి వారు తెలుసా. ఆయన వ్రాసిన ప్రతి కథలో ఆయన సౌమ్యంగా ఉంటాడు అని తెలుస్తుంది. ఎంత ఖర్చు అవుతుందో యిచ్చే వెళ్తాడు. నువ్వెళ్లి ఆ కాఫీ కప్పు యిచ్చెయి. ఆ మెల్ల కన్నులో నువ్వు ఎటు చూసినా ఆయనను చూసినట్లే ఫీలు అవుతాడు. విరిగిన నడుం పెట్టేబాధ నీ చూపుతో నయమౌతుంది... పోఫో.'

కామేశం బిత్తరపోయాడు. అతనికి ఆధారంగా నిలబడ్డ ఆ విలన్ అతన్ని తనవైపు త్రిప్పుకొని - ఓ చిన్న సైజు లెంపకాయ యిచ్చి "ఏంబే! కుర్చీ ఖరాబు సేయబడితివి - ఓ సౌరూప్యాయియ్యి! నీకు చీ - ఆడోళ్లు కావాలిచే - తంతే మెయిన్ రోడ్డు మీదే పడ్తావ్. చల్‌బే. చల్ — "

కామేశం జేబులోంచి వందరూపాయలు యిచ్చి... యింటి బయటికి వచ్చాడు ధన్‌మని తలుపు మూసికొన్నాయి. రోడ్డుమీద తోటి క్లర్కు రామేశాన్ని చూస్తూ. "సక్సెస్ అయ్యావురా వాటె లక్కీ 'డాగ్ యుఆర్-" అన్నాడు నడుం విరిగి నిలబడలేక పోతున్న కామేశాన్ని. గట్టిగా పట్టుకున్నాడు రంగ

"లక్కీ డాగ్ కాదురా! ఊరకుక్కని కొట్టినట్లు కొట్టి - ఎంత అపమానం చేశారో చూడూ!"-

ష్ - మన హెడ్ క్లర్కు గారు వింటారు - ఇటే వస్తున్నారు.

'ఎంత గౌరవం అయిన అవమానంరా!" - అన్నాడు కామేశం రంగాసాయంతో ఎముకల స్పెషలిస్టుకు చూపించడానికి రిక్షా ఎక్కలఎక్కలేక ఎక్కుతూ-